రాజ్‌భవన్‌లో వైభవంగా తేనీటి విందు

- పలువురు ప్రముఖుల హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆదివారం సాయంత్రం ఇచ్చిన తేనీటి విందు కార్యక్రమంలో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, హైకోర్టు యాక్టింగ్ ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, కేంద్ర బొగ్గు, గనుల మంత్రి జి.కిషన్ రెడ్డి, కన్హా శాంతివనం వ్యవస్థాపకులు కమలేష్ డి.పటేల్, రాష్ట్ర మంత్రులు, పలువురు ఎంపీలుబీ ఎమ్మెల్యేలు ఉన్నతాధికారులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన 10 మందికి 'గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024'ను గవర్నర్ అందజేశారు.

గవర్నర్ ప్రతిభా పురస్కారాలు-2024 అవార్డులకు ఎంపికైన సభ్యులు

ప్రత్యేక జీవితకాల సాఫల్య పురస్కారం:

1.డాక్టర్ జి. చంద్రశేఖర్ రెడ్డి, ఐ.ఎఫ్.ఎస్., (పర్యావరణ పరిరక్షణ)

వ్యక్తిగత విభాగము:

2. దుశర్ల సత్యనారాయణ (పర్యావరణ పరిరక్షణ)
3.అరికపూడి రఘు (వికలాంగుల సంక్షేమం)
4.కుమారి జీవన్‌జీ దీప్తి (ఆటలు మరియు క్రీడలు)
5.శ్రీమతి పి.బి. కృష్ణ భారతి (సంస్కృతి)
6.ప్రొఫెసర్ యం. పాండు రంగారావు (సంస్కృతి)

సంస్థాగత విభాగము:

7.ధ్రువాంశ్ ఆర్గనైజేషన్ (పర్యావరణ పరిరక్షణ)
8. ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ (వికలాంగుల సంక్షేమం)
9.ఆదిత్య మెహతా ఫౌండేషన్ (ఆటలు మరియు క్రీడలు)
10. సంస్కృతి ఫౌండేషన్ (సంస్కృతి)

అత్యుత్తమ సేవలందించిన అధికారులకు పురస్కారాలు

సికింద్రాబాద్‌లోని పరేడ్‌గ్రౌండ్‌లో జరిగిన రిపబ్లిక్ డే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన అధికారులకు గవర్నర్ పురస్కారాలను అందజేశారు.

ఐఏఎస్ అధికారులు

1.ఈ.వీ.నర్సింహారెడ్డి
2.ఎస్.హరీశ్
3.అనురాగ్ జయంతి
4. ముషారఫ్ ఫారూఖీ
5.అనుదీప్ దురుశెట్టి
6.కె.వరుణ్ రెడ్డి

ఐపీఎస్ అధికారి

7.విక్రమ్ సింగ్ మాన్

ఇతర అధికారులు

8.జి.రాజేశ్వర్ రెడ్డి
9.కె.విద్యాసాగర్
10.మామిడి హరికృష్ణ
11.ఐ.నర్సింగరావు
12.కె.మనోహర్ బాబు
13.వి.సర్వేశ్ కుమార్

సత్యనారాయణ మరణం పట్ల మహేష్ కుమార్ గౌడ్ సంతాపం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ జర్నలిస్ట్ ఆర్.సత్యనారాయణ మరణం పట్ల టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. తెలంగాణ ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన సత్యనారాయణ శాసన మండలి సభ్యులుగా కూడా సేవలందించారని ఆయన గుర్తు చేశారు. సత్యనారాయణ కుటుంబ సబ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

మణిపూర్‌లో నలుగురి అరెస్టు

ఇంఫాల్ : హింసాకాండ ప్రారంభమై రెండేళ్లు దాటుతున్నా మణిపూర్‌లో సాధారణ పరిస్థితులు ఇంకా నెలకొనలేదు. రాష్ట్రంలో రెండు వేర్వేరు ఆపరేషన్లలో నలుగురు ఆందోళనకారుల్ని అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు.

ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో పిఆర్ఇపిఎకె (ప్రొగ్రెసివ్)కు చెందిన ఇద్దరు క్రియాశీల సభ్యుల్ని అరెస్టు చేసినట్లు వెల్లడించారు. వీరిని రిషికుమార్ సింగ్ (24), లాంగ్‌జామ్ న్గంతోయిబా (22)గా గుర్తించారు. వీరి వద్ద నుంచి ఆరు సెల్‌ఫోన్లు, రెండు పిస్టల్స్, మ్యాగజైన్లు, ఒక నాలుగు చక్రాల వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వీరు ఇంఫాల్, తౌబాల్‌ల్లో దోపిడీలకు పాల్పడుతున్నారని పోలీసులు చెప్పారు.

అలాగే చురచాంద్ పూర్ జిల్లాలో యుకెఆర్ఎ గ్రూపునకు చెందిన మరో ఇద్దర్ని పోలీసులు అరెస్టు చేశారు.

మౌంజాంగ్ గ్రామంలో అదుపులోకి తీసుకున్న వీరిని థాంగ్రెంగ్ సాంగ్ కోమ్ (45), ఎల్ వాషింగ్టన్ కోమ్ (42)గా గుర్తించారు. వీరు మాజీ సైనికులని బలవంతంగా దోపిడీలకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. వీరి వద్ద నుంచి ఆయుధాలు, మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

ప్రస్తుత పాలక శక్తులతోనే రాజ్యాంగానికి ముప్పు

రిపబ్లిక్ డే సందేశంలో ప్రకాశ్‌కరత్

- రాజ్యాంగ రక్షణ కోసం పునరంకితమవ్వాలని పిలుపు

న్యూఢిల్లీ : 'లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదాన్ని వ్యతిరేకించే శక్తులు నేడు అధికారంలో ఉన్నాయి. రాజ్యాంగానికి ప్రస్తుతం అదే ముప్పుగా మారింది' అని సీపీఐ(ఎం) నాయకులు ప్రకాశ్‌కరత్ విమర్శించారు. రిపబ్లిక్ డే స్ఫూర్తిగా మనమంతా రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి పునరంకితమవ్వాలని పిలుపునిచ్చారు. రిపబ్లిక్ డే సందేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రకాశ్‌కరత్ రిపబ్లిక్ డే ప్రసంగం పూర్తి వివరాలు.....

'ఈ గణతంత్ర దినోత్సవం ఒక ముఖ్యమైన రోజు. ఎందుకంటే ఇది భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు. మన లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్రానికి ఆధారాన్ని అందించినదే రాజ్యాంగం. ఈ 75 సంవత్సరాల కాలంలో, భారతదేశం పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను అభివృద్ధి చెందడం చూశాము. లౌకిక, ప్రజాస్వామ్య, సమాఖ్య సూత్రంపై రచించిన రాజ్యాంగం కారణంగానే ఇప్పటి వరకూ మనం దేశాన్ని ఐక్యంగా ఉంచగలిగాం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోగలిగాము. మన రాజ్యాంగాన్ని రూపొందించిన వారు మన భారతదేశాన్ని ప్రగతిశీల, సమ్మిళిత, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా ఉండాలని భావించారు. అయితే నేడు రాజ్యాంగ మనుగడ ముప్పులో ఉంది. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, సమాఖ్యవాదానికి విరుద్ధమైన శక్తులు నేడు రాజ్యాధికారంలో ఉండడమే రాజ్యాంగానికి ముప్పు కలిగిస్తోంది. ఒకవైపు, మన ప్రస్తుత సమాజంలోని వైవిధ్యం, బహుళత్వ స్వభావాన్ని అంగీకరించని హిందూత్వ శక్తులు ఉన్నాయి. వీరు హిందూమతాన్ని ఇరుకైన మతపరమైన భావజాలంలోకి మార్చడానికి ప్రయత్నిస్తు న్నారు. దేశ ఐక్యత, వైవిధ్యాన్ని బలహీన పరుస్తున్నారు. లౌకిక వాదాన్ని వ్యతిరేకించే శక్తులకు సమాజంలో, ప్రభుత్వ సంస్థలలో అధికారం ఇచ్చారు.మరొక అంశం ఏమిటంటే, ఆదేశిక సూత్రాలతో ప్రభుత్వం సంపదల్లో అసమానతలను తగ్గించడానికి కృషి చేయాలని, సామాజిక న్యాయం ఉండాలని రాజ్యాంగం పేర్కొంది. అయితే గత దశాబ్దంలో అన్ని వనరులను కేంద్రీకరించి కార్పొరేట్ల చేతుల్లో పోయడం ద్వారా ఈ ఆదర్శాలు కూడా బలహీనపడ్డాయి. ఇది మన సమాజంలో తీవ్ర అసమానతలకు దారితీస్తోంది. రాజ్యాంగంలో నిర్దేశించిన ఆదేశిక సూత్రాలకు విరుద్ధంగా పాలన ఉంది.

ప్రజలకు సామాజిక, ఆర్థిక సమానత్వం లేనప్పుడు, అలాగే సామాజిక-ఆర్థిక అసమానతలు పెరిగికొద్దీ రాజకీయ సమానత్వం- రాజకీయ ప్రజాస్వామ్యం కూడా బలహీనపడతాయి. ప్రజాస్వామ్యం స్థానంలోకి నిరంకుశత్వం వస్తుంది. ఈ 75వ వార్షికోత్సవం సమయంలో గణతంత్రం ఎదుర్కొంటున్న సవాళ్లు ఇవే. కాబట్టి మన రాజ్యాంగంలో స్పష్టంగా పేర్కొన్న ఆదర్శాలను కాపాడుకోవడానికి అన్ని ప్రజాస్వామ్య, లౌకిక, ప్రగతిశీల శక్తులు కలిసి రావడం చాలా అవసరం. గణతంత్ర దినోత్సవం అంటే కేవలం ఉత్సవ కవాతులు, సంబరాలే కాదు. లౌకిక, ప్రజాస్వామ్య భారత దేశంలో మనం నిరంతరం కృషి చేస్తూ, పోరాడుతూనే ఉంటామని ప్రతినబూనడం కూడా. సోషలిజం అనే లక్ష్యం ఉన్న రాజ్యాంగం వైపు మనం ముందుకు సాగుతామనే ప్రతిజ్ఞ చేయడానికి, మనల్ని మనం తిరిగి అంకితం చేసుకోవడానికి గణతంత్ర దినోత్సవం సందర్భం కావాలి' అని కరత్ పేర్కొన్నారు.

హిందూత్వ అంటే.. హిందువుల సంక్షేమం కాదు

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని సూచించారు. ఎన్నికల్లో ఆ పార్టీ ఓడిపోతే దాని భావజాలం ఓడినట్టు కాదన్నారు. ప్రజల్లో సనాతన ధర్మ భావజాలం ఉందని గుర్తు చేశారు. దాన్ని పోగొట్టేందుకు పార్టీ శ్రేణులు విస్తృతంగా పనిచేయాలని కోరారు. మతోన్మాదాన్ని ఎదుర్కొనేందుకు లౌకికవాదాన్ని సమర్థించే పార్టీలు, శక్తులు, సంఘాలు, మేధావులందర్నీ కలుపుకుని పోవాలని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు. అందుకవసరమైన విశాల ఐక్య వేదికను ఏర్పాటు చేయాలన్నారు. ఇది రాజకీయ కర్తవ్యంగా ఉండాలనీ, ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

నయా ఉదారవాద విధానాలపై పోరాదాలి

కేంద్రంతోపాటు బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో సరళీకృత ఆర్థిక విధానాలనే ఆయా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయని తమ్మినేని ఈ సందర్భంగా విమర్శించారు. ఆ రెండింటితోపాటు ఇతర ప్రాంతీయ పార్టీలు కూడా ఆయా విధానాలను సంపూర్ణంగా సమర్థిస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్, వైసీపీ, టీడీపీ వంటి ప్రాంతీయ పార్టీలు రాజకీయ అవసరం కోసం వాటిని కొన్నిసార్లు సమర్థిస్తున్నాయనీ, మరికొన్ని సార్లు వ్యతిరేకిస్తున్నాయని వివరించారు. ఈ నేపథ్యంలో నయా ఉదారవాద విధానాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్నపుడు ప్రజా సమస్యలను పరిష్కరించని బీఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పలు అంశాలపై విమర్శిస్తున్నదని చెప్పారు. లగచర్ల పోరాటంలో సీపీఐ (ఎం) విజయం సాధించిందన్నారు. ప్రజా సమస్యలపై కలిసి పని చేద్దామంటూ బీఆర్ఎస్ నేతలు అడుగుతున్నారనీ, అయితే ఆ పని చేయాలంటే బీజేపీ మతోన్మాదం పట్ల వారి వైఖరేంటో స్పష్టం చేయాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలు.. బీజేపీ విధానాలను విమర్శించకపోవడం రాష్ట్రానికి ప్రమాదమని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఆ పార్టీలు గుర్తించడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రధాన శత్రువు బీఆర్ఎస్, బీఆర్ఎస్‌కు శత్రువు కాంగ్రెస్‌గా ఉందని చెప్పారు. బీజేపీ విధానాలను వ్యతిరేకిస్తే బీఆర్ఎస్, కాంగ్రెస్‌ను కలుపుకునిపోవడానికి, వాటిని ఒక వేదికమీదకు తేవడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. బీజేపీని విమర్శించడంతోపాటు ప్రజాసమస్యలపై స్పందించే తీరు ఆధారంగానే కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల తమ వైఖరి ఉంటుందని వివరించారు. టీడీపీ, జనసేన బీజేపీతో కలిసి ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయన్నారు. ఇక్కడ కూడా ఆ మూడు పార్టీలు కలిసే ఉంటాయని చెప్పారు. బీఎస్పీ దేశంలో, ఇక్కడ ఐక్యంగా పనిచేసేందుకు ముందుకు రావడం లేదన్నారు. మత ఘర్షణలను ఉపయోగించుకుని ఎంఐఎం ఏడు ఎమ్మెల్యే స్థానాలను గెలిచిందని అన్నారు. ముస్లిం మైనార్టీ మతోన్మాదం కూడా ప్రమాదమని వ్యాఖ్యానించారు. అయితే హిందూ మతోన్మాదంతో పోలిస్తే ముస్లిం మతోన్మాద ప్రమాదం తక్కువగా ఉంటుందని చెప్పారు. ముస్లింలు దేశంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదన్నారు. కానీ హిందూ మతోన్మాదం పేరుతో బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉందని అన్నారు. అందుకే బీజేపీ, ఎంఐఎంను ఒకే గాటన కట్టలేమని చెప్పారు. సీపీఐతో కలిసి పనిచేయాలని అనుకుంటున్నామని అన్నారు. అయితే ఎన్నికల సమయంలో కలిసి పోటీ చేసే పరిస్థితి ఉండడం లేదనీ, భవిష్యత్తులో అది నెరవేరాలని చెప్పారు. వామపక్ష ఐక్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని నొక్కి చెప్పారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సమరశీల పోరాటాలను నిర్మించే దిశగా మహాసభల్లో చర్చించాలని పిలుపునిచ్చారు.

కేంద్రమంత్రి వ్యాఖ్యలు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం

- రాజ్యాంగంపై సదస్సులో ఎమ్మెల్సీ కే కవిత

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

తెలంగాణలో ఇండ్ల నిర్మాణానికి నిధులు ఇవ్వబోమని కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 'రాజ్యాంగ పరిరక్షణ' అంశంపై తెలంగాణ జాగృతి విద్యార్థి విభాగం ఏర్పాటు చేసిన సెమినార్‌లో ఆమె మాట్లాడారు. హక్కులను కాపాడటం, పరిపాలనలో పారదర్శకత, ఆదేశిక సూత్రాలు అమలు చేస్తే రాజ్యాంగాన్ని సక్రమంగా అమలు చేసినట్టే అని చెప్పారు. బండి సంజయ్ బాధ్యతాయుతమైన కేంద్రమంత్రి పదవిలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వబోమని చెప్పడం సరికాదన్నారు. ఆయన వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కేంద్రం రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు పాల్పడుతున్నదనీ, దాన్ని నివారించాల్సిన బాధ్యత ప్రజాస్వామికవాదులపై ఉందని స్పష్టంచేశారు. పాకెట్ డైరీలాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని దేశమంతా తిరుగుతున్నారనీ, ఆయన మొదట తెలంగాణలో హననమవుతున్న ప్రజా హక్కుల గురించి మాట్లాడాలని చెప్పారు. రాజ్యాంగ విలువల్ని సీఎం, డిప్యూటీ సీఎం తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు.

రీజియనల్ డైరెక్టర్ , సౌతర్న్ రీజియన్, హైదరాబాద్

మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ వారి సమక్షంలో
కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్ 2014లోని రూల్ 30తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) విషయంలో
మరియు
అభినందన ఆగ్రోవెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో
CIN : U01119TG2010PTC067955
(కంపెనీల చట్టం, 1956 క్రింద ఒక కంపెనీగా రిజిస్టరినది మరియు
దాని రిజిష్టర్డు ఆఫీసు వద్ద ఉన్నది :- ఇ. నెం. 7-1-644/17ఎ, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, వీర రత్న టవర్స్, సుందర్‌నగర్, ఎస్.ఆర్.నగర్, హైదరాబాద్, 500038, తెలంగాణ, ఇండియా.,
....పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, హైదరాబాద్ నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కంపెనీ రిజిష్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో 23/12/2024న ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ., అనగా మెమోరాండం ఆఫ్ అసోసియేషన్ యొక్క క్లాజ్ 2 మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13 క్రింద రీజియనల్ డైరెక్టర్ , సౌతర్న్ రీజియన్, హైదరాబాద్ వారికి కంపెనీ దరఖాస్తు చేయులకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిష్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకు గల కారణాలు చూపుతూ అఫిడెవిట్ మద్దతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి పద్నాలుగు రోజుల్లోగా రీజియనల్ డైరెక్టర్‌కు ఈ చిరునామా వద్ద :- రీజియనల్ డైరెక్టర్ (సౌతర్న్ రీజియన్), మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ, ఇండియా వారికి రిజిష్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును. దాంతోపాటు ఒక కాపీని పైన పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దాని రిజిష్టర్డు ఆఫీసు వద్దకు పంపవలెను.

అభినందన ఆగ్రోవెట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కొరకు

సం/-
కొమ్మలపాటి సాయిసుధాకర్
డైరెక్టర్ (డిఐఎన్ : 06557077)

ప్రదేశం: హైదరాబాద్
తేది: 27-01-2025

SOUTH INDIAN Bank

బ్రాంచ్ చిరునామా: ఎల్.బి.నగర్-కొత్తపేట్ బ్రాంచ్, 1-2-84/1, ప్రశాంతి ఆర్కేడ్ కొత్తపేట్, ఎల్.బి.నగర్ మున్సిపాలిటి, హైదరాబాద్, పిన్-500035
Phone 040 24140433 Email Id - br0546@sib.co.in

బ్రాంచ్‌లో తనఖాపెట్టిన బంగారం వేలం

ఏదైతే, ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, రుణగ్రహీత అతను పొందిన బంగారు రుణానికి సంబంధించి బకాయిలను క్లీయర్‌చేయుటకు కోరుతూ అమ్మకపు నోటీసు(లు) జారీచేశారు. బకాయి మొత్తాలను తిరిగిచెల్లించడంలో రుణగ్రహీత విఫలం చెందినారు, ఇందుమూలముగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ సంతకందారులు "ఎక్కడ ఎలా వున్నది" &"అక్కడ అలాగే", &"రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" కచ్చితంగా బంగారుఆభరణాల ఆన్‌లైన్ వేలంను నిర్వహిస్తారు. **రుణగ్రహీత రమేష్ కుమావత్, ఖాతా నెంబరు 0546653000069075** కొరకు **28-01-2025**న **మ.12.00గం.ల నుండి మ.03.00 గం.ల వరకు** https://egold.auction tiger.net ద్వారా ఆన్‌లైన్‌లో వేలం నిర్వహించబడును.
మరింత సమాచారం కోసం దయచేసి ఆక్షన్ టైగర్ వారిని 6352632523 పై సంప్రదించండి.

సం/- మేనేజర్,
ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్

పెలువడినది

ఒకే దేశం ఒకే పరీక్ష
ఒకే దేశం ఒకే భాష
ఒకే దేశం ఒకే రేషన్
ఒకే దేశం ఒకే విద్య...
ఇవేగాక రాజకీయంగా ...
ఇదో పరంపర ఫార్ములా.
ఒకే దేశం - ఒకే మతం
ఒకే దేశం - ఒకే పార్టీ
ఫైనల్‌గా... ఒకే దేశం ఒకే నేత.. ఒకే మోడీ!!

జమిలి జపం - రాష్ట్రాలకు శాపం
తెలకపల్లి రవి
వెల: ₹ 15/- పేజీలు: 16

నవతెలంగాణ పబ్లిషింగ్ హౌస్
సెల్: 9490099437, 9490099063
బ్రాంచీలు : హైదరాబాద్ - చిక్కడపల్లి, బాగ్‌లింగంపల్లి (ఎస్.వి.కె.), నల్గొండ, హన్మకొండ, కరీంనగర్, ఖమ్మం, నిజామాబాద్, మహబూబ్‌నగర్
For Online Purchase : Flipkart
website : www.navatelanganabooks.com
Fb Page : navatelanganapublishinghouse

TATA

టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డు చిరునామా: 11వ అంతస్తు, టవర్ ఏ, పెనిన్‌సులా బిజినెస్ పార్క్, గణ్‌పత్‌రావు కదం మార్గ్, లోయర్ పారెల్, ముంబయి-400013.
బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అల్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్దీప్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008.

స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన

(బి సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోనిరూల్ 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద)

బి సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు రూల్ 9(1) యొక్కనియమాలతో చదువబడే బి సెక్యూలరైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు 15 రోజుల ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి దిగువ రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత, లేదా వారి చట్టబద్ధ వారసులు/ ప్రతినిధులు (రుణగ్రహీత)లకు ప్రకటన ఇవ్వడమేమనగా, **టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్** (టిసిహెచ్ఎఫ్ఎల్)కు తాకట్టుపెట్టబడిన దిగువ వివరించిన స్థిరాస్తిని టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకోబడినది, అవి దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత మరియు సహ-రుణగ్రహీతల నుండి బాకీపడిన బకాయిల రికవరీ కొరకు **"ఎక్కడ ఉన్నది & అది అక్కడ అలాగే"** మరియు **"ఉన్నది ఉన్నట్టుగా మరియు ఏదేని రికోర్స్ లేకుండా ప్రాతిపదికన" 13-02-2025**న విక్రయించబడుతుంది. రిజర్వు ధర మరియు ధరావత్తు దిగువ పేర్కొనబడినవి. ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, అమ్మకంలో ఏవేని వాయిదాలు/ నిలిపివేయుటలో ఏవేని గ్రౌన్దురులో, సదరు సెక్యూర్డ్ అసెట్/ ఆస్తిని ఇ-వేలం ద్వారా **సదరు 13-02-2025**న **మ.2.00గం.**లకు విక్రయించబడుతుంది. ఇ-వేలంలో పాల్గొనుట కొరకు ధరావత్తు డిమాండ్ డ్రాఫ్ట్ కలిగియున్న సీల్డు ఎన్వలప్‌ను **బ్రాంచ్ చిరునామా: టాటా క్యాపిటల్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దోర్ నెం.54-15/4సి/1, 5వ అంతస్తు, అల్‌కె గల్లెరియా, శ్రీనివాస్ బ్యాంక్ కాలనీ, సర్దీప్ రోడ్, స్వీట్ మ్యూజిక్ దగ్గర, ఎస్‌బిఐ బిల్డింగ్, విజయవాడ-520008** వద్ద **12-02-2025**న **సా.5.00 గం.ల వరకు లేదా ముందుగా** టిసిహెచ్ఎఫ్ఎల్ యొక్క అధీకృత అధికారికి దాఖలు చేయబడాలి. సెక్యూర్డ్ అసెట్/స్థిరాస్తి అమ్మకం అనునది "ఎక్కడ ఉన్నది అది అక్కడ షరతుపై" జరుపబడుతుంది, సంక్లిప్త వివరాలు దిగువ పేర్కొనబడినవి.

క్ర. సం.	రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ చట్టబద్ధ వారసులు/ చట్టబద్ధ ప్రనినిధి/ హామీదారుల పేరు	డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం	రిజర్వు ధర	ధరావత్తు	స్వాధీనతా రకం	ఈ తేది నాటికి బాకీపడిన మొత్తం
1.	TCHHL04530001000 67292 & TCHIN045 300010007 7706	శ్రీ ఏదులపల్లి శివ కుమార్ శ్రీమతి ఏదులపల్లి మమత	అగ్రిమెంట్‌నెం. TCHHL0453000100067292 క్రింద మీరు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.15,16,452/-** మరియు అగ్రిమెంట్ నెం. TCHIN0453000100077706 క్రింద క్రింద మీరు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.39,452/-** సరాసరి మొత్తం: **రూ.15,55,904/- & 10-05-2024**	రూ. 24,50,000/- (రూపాయలు ఇరవై నాలుగు లక్షల యాభైవేలు మాత్రమే)	రూ. 2,45,000/- (రూపాయలు రెండు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే)	భౌతికంగా	అగ్రిమెంట్ నెం. TCHIN0453 00100077706 క్రింద మీరు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.52,574/-** మరియు అగ్రిమెంట్ నెం. TCHHL045 3000100067292 క్రింద మీరు చెల్లించాల్సిన మొత్తం బకాయిలు **రూ.16,97,708/-** సరాసరి మొత్తం: **రూ.17,50,282**

స్థిరాస్తి వివరణ: రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1585/2021 ఆధారంగా శ్రీ.ఏదులపల్లి శివ కుమార్ వారి పేరునగల రాపరితలం క్రింద లేదా పైగల అన్ని అనుబంధపు హక్కులతో టిఎల్‌పి నెం.25/2020/హెచ్, తేది.04-02-2020 ద్వారా డిటిసిపి లేఅవుట్ ఆమోదం పొందడం ద్వారా గడిమల్కాపూర్ గ్రామం, కొండాపూర్ మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రంలోని సర్వే నెం.లు 52పార్ట్, 53, 54 పార్ట్, 55 పార్ట్, 56 పార్ట్ మరియు 57 పార్ట్‌లోని ఎక 33.23 గుంటల విస్తీర్ణపు పూర్తి భూమిలో ఏర్పాటుచేసిన "పేరంస్ ఆదిత్య ఐశ్వర్య" అని పిలువబడే లేఅవుట్‌లోని 168.90 చ.మీ.లకు సమానమైన 202 చ.గ.ల విస్తీర్ణపు ఒపెన్ ప్లాట్ నెం.210 మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** 40 అ.ల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం.225, **ఉత్తరం:** ప్లాట్ నెం.209, **దక్షిణం:** ప్లాట్ నెం.211.

2.	9412052	శ్రీ.అలుగుల రాజు శ్రీమతి బత్తుల ఆశాలత	Rs.40,51,004/- 17.02.2016	రూ. 49,50,000/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల యాభైవేలు మాత్రమే)	రూ. 4,95,000/- (రూపాయలు నాలుగు లక్షల తొంబై ఐదు వేలు మాత్రమే)	భౌతికంగా	రూ. 1,51,40,387/- (రూపాయలు ఒకకోటి యాభై ఒకలక్షల నలభైవేల మూడువందల ఎనభైఏడు మాత్రమే)

స్థిరాస్తి యొక్క వివరణ: సైనిక్ నగర్, రామకృష్ణ పురం, మల్కాజిగిరి సర్కిల్, రంగారెడ్డి జిల్లా వద్దగల